అందాల నివేదిక

తూరుపు వేదిక సూర్యుడి సొంతం. అచ్చమైన సొగసు మాత్రం నటి వేదిక సొంతం! గులాబీ రంగు స్కర్ట్, లాంగ్ కోట్‌లో లేత రోజాలా మెరిసిపోతున్నది. పింకు వన్నె దుస్తుల్లో బింకం ప్రదర్శిస్తూ ఫొటోలకు ఇలా పోజిచ్చింది ఈ తార. రజాకార్ చిత్రంలో నటించిన వేదిక నయా లుక్‌లో కనువిందు చేస్తుంటే... అప్పుడెప్పుడో 'ముని' సినిమాలో మెరిసిన వైనాన్ని గుర్తుచేస్తున్నట్టు ఉంది కదూ!

ఫొటో: సి.ఎం. స్టూడియో

జై బోలో జోలో

కోజికోడ్‌కు చెందిన స్నేహ చౌదరి ఐఐఎంలో చదివిన తర్వాత ఏదో ఒక ఉద్యోగంలో స్థిరపడితే చాలు అనుకోలేదు. తనే ఓ సంస్థను స్థాపించాలని అనుకున్నారు. ఆ వెతుకులాటలో తట్టిన ఆలోచనే జోలో (ZOLO). ఇది వసతి సేవలు అందిస్తుంది. గదులు, అందులో మంచాలు మాత్రమే కాదు... అవకాశాన్ని బట్టి ఏసీ, పార్కింగ్ లాంటి సౌకర్యాలను కూడా జోలో ద్వారా ఎంచుకోవచ్చు. కొవిడ్ సమయంలో సొంత ఊరికి వెళ్లలేకపోయినవారు, ఎక్కడ గడపాలో తెలియక విలవిల్లాడిపోయారు. లాక్‌డౌన్‌తో హాస్టళ్లు మూతబడి, కాలేజీలకు సెలవులిచ్చి, ఆఫీసులు పని ఆపేయడంతో.. ఒక్కసారిగా ఎక్కడివారక్కడ ఉండిపోయారు. ఇలాంటి సమయంలో నీడ దొరకని వారిని జోలో ఆదుకుంది. మంచి పేరు తెచ్చుకుంది. అలాగని జోలో ప్రయాణం సజావుగా సాగిందని కాదు. అద్దెల దగ్గర్నుంచీ చెల్లింపుల వరకూ రకరకాల సమస్యలను ఎదుర్కొంది ఈ సంస్థ. వాటన్నిటినీ దాటుకుని ఇప్పుడిప్పుడే విపణిలో నిలదొక్కుకుంటున్నది. ప్రస్తుతం హైదరాబాద్, బెంగళూరు, దిల్లీ సహా పది నగరాల్లో విస్తరించింది. రూ.800 కోట్లకు పైగా టర్నోవర్‌తో స్థిరంగా ప్రయాణిస్తున్నది. ఇక స్నేహ చౌదరి తనకు ఇష్టమైన వంటలు, ప్రయాణంతో పాటుగా జోలోను కూడా మనసుకు ఇష్టమైన పనిగా... ఆస్వాదిస్తూ అడుగులు వేస్తున్నారు.

వార్తల్లో మనిషి

నమస్తే తెలంగాణ
జిందగీ II
హైదరాబాద్ | శనివారం 16 మార్చి 2024 www.ntnews.com

తక్షణ శక్తికి..

లంఖణం పరమౌషధం అంటారు. ఏదన్నా అనారోగ్యం వచ్చినప్పుడు ఒంట్లో శక్తి అంతా జీర్ణశక్తికి ఖర్చయిపోకుండా ఈ సూచన చేస్తారు. కానీ, ఇప్పటి రోజులు వేరు! ఉరుకుల పరుగుల జీవితంలో అనారోగ్యాన్ని తట్టుకుంటూనే రోజువారీ పనులకు కావల్సిన శక్తి అందుకోవాలి. అలాగని జీర్ణశక్తి మీద భారమూ పడకూడదు. దానికోసం ఉపయోగపడే కొన్ని ఆహార పదార్థాలు ఇవి...

చికెన్ సూప్: ఇందులోని అమైనో యాసిడ్స్ కఫాన్ని నియంత్రిస్తాయి. వాపును, గొంతులో గరగరను తగ్గించే గుణమూ దీనికి ఉంది.

అల్లం టీ: రోగ నిరోధక శక్తిని పెంచి, వికారాన్ని తగ్గించి, జీర్ణవ్యవస్థకు సాయం చేస్తుంది.

అరటిపండు: తేలికగా జీర్ణమవుతుంది. ఇందులోని విటమిన్ సి రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఒంట్లోని ఎలక్ట్రోలైట్స్‌ను సమతులంగా ఉంచుతుంది.

ఆలుగడ్డ: ఉడికించిన ఆలుగడ్డలు చక్కగా జీర్ణమవుతాయి. రుచిగానూ ఉంటాయి. వీటిలోని విటమిన్ సి, బి6 ఆరోగ్యాన్ని పుంజుకునేలా చేస్తాయి.

అన్నం: చాలామందికి తెలియకపోవచ్చు కానీ, అనారోగ్యంగా ఉన్నప్పుడు మెత్తగా పిసికిన అన్నాన్ని మించిన బలవర్ధక ఆహారం లేదు. త్వరగా జీర్ణమై తగినంత శక్తినిస్తుంది.

నగనగలు కాపాడుకుందాం

ఆభరణాలంటే వెండి, బంగారు నగలు మాత్రమే కాదు... ఇప్పుడు సవాలక్ష రకాలు అందుబాటులోకి వచ్చాయి. ధగధగల్లో ఇవి ఖరీదైన ఖనిజాలకు ఏమాత్రం తీసిపోవడం లేదు. అయితే వీటిని శుభ్రం చేసుకోవడం, జాగ్రత్త పరుచుకోవడం ఎలా అన్నది ఒక సమస్య. అందుకు పరిష్కారాలివే!

రంగులేని (క్లియర్) నెయిల్ పాలిష్: దీంతో ఆభరణాల మీద ఒక పైపూతలాగా రాస్తే... వాటి రంగు, మెరుపు కోల్పోవు.

వేర్వేరుగా: ఆభరణాలన్నిటినీ విడివిడిగా పెట్టడం వల్ల, ఒకదానికొకటి రాసుకుని పాడవకుండా ఉంటాయి.

శుభ్రం: ప్లాస్టిక్, రాతి ఆభరణాలను సబ్బునీటిలో అద్దిన మెత్తటి బ్రష్‌తో రుద్దితే శుభ్రపడతాయి.

బేబీ ఆయిల్: మెత్తటి వస్త్రాన్ని బేబీ ఆయిల్‌లో అద్ది ఆభరణాలను శుభ్రం చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

నిమ్మరసం, బేకింగ్‌సోడా: ఈ మిశ్రమాన్ని పేస్టులా చేసి లోహపు ఆభరణాలను రుద్దితే వాటి మీద ఉన్న మరకలు పోతాయి.

కంటికి రెప్పలా..

గంటల కొద్దీ స్క్రీన్ టైమ్, పోషకాలు లేని ఆహారం, శ్రమ లేని జీవనశైలి.. వీటివల్ల పలకరించే రకరకాల ఇబ్బందులలో ఒకటి కంటి సమస్య. 30 ఏండ్ల తర్వాత, చత్వారం లాంటివి తలెత్తే ప్రమాదం ఉండి తీరుతుంది. దానినుంచి దూరంగా ఉండేందుకు ఈ జాగ్రత్తలు తీసుకోండి..

- 30 ఏళ్ల తర్వాత తరచూ నిపుణుల పర్యవేక్షణలో కంటి పరీక్షలు చేయించుకోవాలి. కాటరాక్ట్, గ్లకోమా లాంటి సమస్యలను వారు తొలి దశలోనే గుర్తించగలరు.
- వంశపారంపర్యంగా కంటి సమస్యలు ఉంటే మరింత జాగ్రత్తపడి, ఆ విషయాన్ని వైద్యుడితో పంచుకోవాలి.
- కంటి ఆరోగ్యం కోసం తాజా పండ్లు, కాయగూరలతో పాటు ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉండే పదార్థాలు తీసుకోవాలి.
- ధూమపానం వల్ల ఊపిరితిత్తులకే కాదు... కంటికి కూడా చేటన్నది పరిశోధకుల మాట. పొగ, నికోటిన్ రెండూ కూడా కంటి ఆరోగ్యానికి మంచివి కావు.



హెల్దీ లడ్డూ కావాలా!

లడ్డూలంటే.. మనవాళ్లకు ఎంతో ఇష్టం! పెండ్లి భోజనంలో లడ్డూ వడ్డన శుభప్రదం. తిరుపతి లడ్డూ అదృష్ట సూచకం. 'ఇవ్వండి లడ్డూ' అని అల్లుడుగారు ఆప్యాయంగా అడిగి మరీ వేయించుకునే చొరవ లడ్డూ కల్పిస్తుంది! ఈ లడ్డూలకు కొత్త భాష్యం చెబుతున్నారు గోపు కవిత. ఐటీ ఉద్యోగం వదిలి, విదేశాల్లో కొలువు కాదనుకొని 'లడ్డూ బాక్స్' స్టార్టప్‌ను ప్రారంభించారు. ఆమె స్థాపించిన తీపి పేటికలోని అన్ని లడ్డూలూ కమ్మదనాన్ని రుచి చూపించేవే! అంతకుమించి ఆరోగ్యాన్ని ప్రసాదించేవే! స్త్రీ శక్తిని చాటుతూ పోషకాల రుచులను పంచుతున్న ఈ ఆంత్రప్రెన్యూర్ జిందగీతో పంచుకున్న స్టార్టప్ స్టోరీ చదివేయండి.

స్టార్టప్ స్టోరీస్

జీవన ప్రయాణం ఒక్కతీరుగా ఉంటే థ్రిల్ ఏం ఉంటుంది? జర్నీలో ఊహించని మలుపులు ఉండాలి. ఆ మలుపుల్లో గెలుపును అందిపుచ్చుకుంటే కలిగే సంతృప్తిని మాటల్లో వర్ణించలేం. నా ప్రయాణమూ అలాంటిదే! బాల్యం, చదువు సంధ్యలు పక్కనపెడితే.. ఐటీలో ఉద్యోగం సాధించి చిన్నవయసులోనే జీవితంలో స్థిరపడ్డాను. మా ఆయన కూడా ఐటీ నిపుణుడే! ఉద్యోగంలో వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకుంటూ.. ఇద్దరమూ విదేశాలకు వెళ్లాం. ఎంత సంపాదించినా లైఫ్ రొటీన్‌గా ఉంటే బోరింగే కదా! ఐటీ ఉద్యోగంలో సంపాదన గొప్పగానే ఉంటుంది కానీ, సంతృప్తి మాత్రం అరుదుగా దొరుకుతుంది. ఆ సంతృప్తి కోసమే.. ఏదైనా కొత్తగా చేయాలనే ఎప్పుడూ అనుకునే దాన్ని. అలా నిరంతర ఆలోచనలు నన్ను స్వదేశానికి వచ్చేలా చేశాయి.

పసందైన రుచి పంచాలని...

హైదరాబాద్‌కు వచ్చాక ఏదైనా వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నా. ఆంత్రప్రెన్యూర్‌గా నన్ను నేను నిరూపించుకోవడానికి, గొప్పగా నిలదొక్కుకోవడానికి నలుగురికీ ఉపయోగపడే రంగాన్ని ఎంచుకోవాలని అనుకున్నాను. కోట్లు కుమ్మరించి వ్యాపారం మొదలుపెట్టి రిస్క్‌తో సావాసం చేయడం కన్నా.. తక్కువ పెట్టుబడితో నిదానంగా స్థిరపడటం మేలు అని భావించాను. అప్పటికే కూడబెట్టిన డబ్బులతో వ్యాపారం మొదలుపెట్టాను. రెగ్యులర్ ఫుడ్ బిజినెస్ కాకుండా, కొంత భిన్నంగా ఉండాలని నిర్ణయించుకున్నాను. ఇందు కోసం మార్కెట్ స్థితిగతులను సమీక్షించేదాన్ని. వినియోగదారులు ఎలాంటి ఆహార పదార్థాలకు ప్రాధాన్యం ఇస్తున్నారో తెలుసుకుంటూ, ఎన్నో పరిశోధనలు చేశాను. ఎన్నో ఆలోచనలు, మరెన్నో విశ్లేషణలు, మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ఆహార ఉత్పత్తులు స్టడీ చేశాను. అన్నిటినీ బేరీజు వేసుకొని పదిమందికీ పోషకాహారాన్ని అందించాలనే ఉద్దేశంతో 'లడ్డూ బాక్స్' ప్రారంభించాను. వైవిధ్యమైన రుచితోపాటు నాణ్యతతో కూడిన మేలైన పదార్థాలకు ఆదరణ ఉంటుందని నమ్మి ఈ వ్యాపారానికి శ్రీకారం చుట్టాను.

గతి మార్చిన కరోనా

అనుకున్నది అనుకున్నట్టుగా జరిగితే మనిషి గొప్పతనం ఏముంటుంది? 'లడ్డూ బాక్స్' మొదలుపెట్టిన కొన్నాళ్లకే మంచి ఆదరణ వచ్చింది. ఊహించిన దానికన్నా జోరుగా అమ్మకాలు సాగేవి! వ్యాపార విస్తరణకు ప్రయత్నిస్తున్న తరుణంలో కరోనా కల్లోలం మొదలైంది. మా అంచనాలన్నీ తలకిందులయ్యాయి. బ్రాండ్ పేరుతో అమ్మకాలు చేసే స్థాయి నుంచి కనీసం నలుగురు వచ్చినా చాలు అనుకునే స్థితికి వచ్చేశాం. కొవిడ్ సంక్షోభాన్ని ఎదుర్కొనే క్రమంలో హెల్దీఫుడ్ వైపు అడుగులు వేశాను. పోషకాలను దట్టించి ఆరోగ్యాన్ని ప్రసాదించే లడ్డూలు, చిరుతిళ్లు తీసుకొచ్చాం. ఫిట్‌నెస్ ఫ్రీక్, షీ పవర్ లడ్డూ, కిడో జాయ్ లడ్డూ, హోల్ సమ్ గ్రెయిన్ లడ్డూ, మిల్లెట్ మేనియా లడ్డూ, లవ్లీ లెంటిల్స్, మిక్స్‌డ్ చిక్కీబాక్స్, ఆస్టర్డ్ లడ్డూ పేరిట చిరుధాన్యాలు, డ్రై ఫ్రూట్లతో చేసిన లడ్డూలు, ఆహార పదార్థాలు అందుబాటులోకి తెచ్చాం. ఇంట్లో నలుగురు ఉన్నారంటే.. వాళ్ల వయసు, లింగభేదం, చేసే పనులను బట్టి వారి అవసరానికి అనుగుణంగా వీటిని రూపొందించాం. ఈ వెరైటీలకు మంచి ఆదరణ లభిస్తున్నది. క్రమంగా వ్యాపారం పుంజుకుంది. ఇప్పుడు మరిన్ని వెరైటీలు అందివ్వడానికి సిద్ధమవుతున్నాం.

వీ హబ్ మద్దతుతో..

కరోనా సమయంలో వీ హబ్ మద్దతుగా నిలిచింది. ఎప్పుడైతే వీ హబ్‌ను ఆశ్రయించామో.. అప్పటి నుంచి మా వ్యాపార స్వరూపమే మారిపోయింది. కస్టమర్లకు అనుగుణంగా కొత్త ఉత్పత్తులు తయారు చేసే వీలు దొరికింది. నా ఆలోచనలను అమలు చేయడానికి వీ హబ్ తగిన అవకాశాలు కల్పించింది. ఒకప్పుడు ముడి సరుకులు సాధారణ హోల్ సేల్ మార్కెట్‌లో కొనుగోలు చేసేదాన్ని. వీ హబ్ చొరవతో నేరుగా రైతుల నుంచే నాణ్యమైన దినుసులు తీసుకునే వెసులుబాటు దొరికింది. వినియోగదారులను మెప్పించేలా పదార్థాలు తయారు చేయగలుగుతున్నాం. ప్యాకింగ్, మెనూ తయారీ నుంచి ప్రొడక్ట్‌లు లాంచ్ చేసే వరకూ ప్రత్యేకంగా నిలిచాం అంటే.. అందుకు వీ హబ్ చొరవే కారణం అని చెబుతాను. ఒకప్పుడు మా ఉత్పత్తులను ఓ గేటెడ్ కమ్యూనిటీలో పంచుకునే స్థాయి నుంచి ఇప్పుడు వేలాది మంది కస్టమర్లకు చేరువ చేయగలిగాం. ప్రస్తుతం మా 'లడ్డూ బాక్స్' తీపి రుచుల ఖజానాగా హైదరాబాదీలను అలరిస్తున్నది.

...✍ కడార్ల కిరణ్

స్టార్ హాస్పిటల్స్ యొక్క నిపుణుల సూచనలు: కిడ్నీ మార్పిడి గ్రహీతలు మరియు దాతలకు సమర్థవంతమైన కిడ్నీ సంరక్షణపై

STAR HOSPITALS
Expertise • Excellence • Empathy

కిడ్నీ మార్పిడి అనేది కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న వారి జీవితం పై కొత్త ఆశలు చిగురింపజేసే ప్రక్రియ. ఇది ఒక వ్యక్తికి నాణ్యమైన ఆరోగ్య జీవనాన్ని అందిస్తుంది. అయినప్పటికీ ఈ కిడ్నీ మార్పిడి యొక్క విజయాన్ని నిర్ధారించడానికి, కాలానుగుణంగా వారి ఆరోగ్యకర జీవనాన్ని కొనసాగించడానికి వైద్యుల సంరక్షణ అనేది కీలకం, వైద్యులు సూచించిన విధంగా వారి సూచనలని పాటిస్తూ క్రమమైన వైద్య పరీక్షల వలన మరింత మెరుగైన జీవన ప్రమాణాలని పొందే విధంగా స్టార్ హాస్పిటల్స్ లోని వైద్య నిపుణులు మార్పిడి తర్వాత కిడ్నీ సంరక్షణ పై అవగాహన కల్పిస్తున్నారు.

• **తరచుగా వైద్యుల పర్యవేక్షణ:** ఈ కిడ్నీ మార్పిడి ప్రక్రియలో గ్రహీతలు తరచుగా వైద్యుల పర్యవేక్షణలో ఉండటం ప్రధానమని స్టార్ హాస్పిటల్స్‌లో నెఫ్రాలజీ ట్రాన్స్‌ప్లాంట్ డైరెక్టర్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్, డాక్టర్ గంధే శ్రీధర్ తెలిపారు. కిడ్నీ మార్పిడి తర్వాత కిడ్నీ పనితీరు, ఇన్‌ఫెక్షన్లు, మందుల వాడకంలో ఎదురయ్యే ప్రమాదాలను ముందుగానే గుర్తించేందుకు తరచుగా వైద్యుల్ని సంప్రదించాల్సిన అవసరం ఉందని, కిడ్నీ దాతలు కూడా వారి కిడ్నీ ఆరోగ్యం కొరకు వైద్యుల్ని సంప్రదించాల్సి ఉంటుందని తెలిపారు.

• **మందుల వాడకం:** కిడ్నీ మార్పిడి తర్వాత ఆరోగ్య సంరక్షణ మందుల మీద ఆధారపడి ఉంటుందని స్టార్ హాస్పిటల్స్‌లోని నెఫ్రాలజీ, సీనియర్ కన్సల్టెంట్ – నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్, హెడ్ డిపార్ట్‌మెంట్ డాక్టర్ జ్యోత్స్న గుత్తికొండ గారు తెలిపారు. "కిడ్నీ మార్పిడి తర్వాత కిడ్నీ పనితీరుని మెరుగు పరిచే విధంగా వైద్యులు సూచించినట్లు రోగనిరోధక శక్తిని తగ్గించే మందులను రోగులు ఖచ్చితంగా పాటించాలి"

• **ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎన్నుకోవడం:** కిడ్నీ మార్పిడి తర్వాత మూత్రపిండాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని స్వీకరించడం చాలా ముఖ్యమైనదని కన్సల్టెంట్ యూరాలజిస్ట్ & కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్, డాక్టర్ జిసి మాలకొండయ్య గారు తెలిపారు "కిడ్నీ మార్పిడి చేయించుకున్న వాళ్ళు ఉప్పు, సంతృప్త కొవ్వులు మరియు ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తక్కువగా తీసుకోవాలి, ఇది హైపర్ టెన్షన్ మరియు మధుమేహం వంటి సమస్యలతో కిడ్నీకి హాని కలిగించవచ్చు."

• **వ్యాయామం మరియు బరువు :** శారీరక శ్రమ ఆరోగ్యకరమైన జీవనంలో కీలక పాత్ర పోషిస్తుందని సీనియర్ కన్సల్టెంట్ – నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్, డాక్టర్ రామ శంకర్ తెలిపారు. రోజువారి వ్యాయామం, బరువు నిర్వహణ, ఒత్తిడిని తగ్గించడం వలన గుండె ఆరోగ్యం మెరుగవుతుంది, ఇది మూత్రపిండాల మెరుగైన పనితీరుకు దోహదపడతాయి.

• **నెఫ్రోటాక్సిక్ పదార్థాలను తొలగించండి:** కొన్ని రకాల మందులు, పదార్థాలు మరియు కార్యకలాపాలు మూత్రపిండాల పనితీరును దెబ్బతీస్తాయని సీనియర్ కన్సల్టెంట్ – నెఫ్రాలజిస్ట్ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్ డాక్టర్ సందీప్‌రెడ్డి గారు హెచ్చరిస్తున్నారు, గ్రహీతలు నాన్-స్టెరాయిడ్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ డ్రగ్స్ (NSAIDలు), మితిమీరిన మద్యపానం మరియు ధూమపానం వంటి నెఫ్రోటాక్సిక్ వాటికి దూరంగా ఉండాలని, దాతలు కూడా వారి మూత్రపిండాల ఆరోగ్యానికై అనవసరమైన అలవాట్లకి దూరంగా ఉండాలని సూచించారు.

• **మానసిక ఆరోగ్యం అవసరం :** కిడ్నీ మార్పిడి ప్రక్రియ గ్రహీతలు మరియు దాతలు ఇద్దరిలో మానసిక ద్రుఢత్వం అవసరం. కిడ్నీ మార్పిడి తర్వాత వారిలో ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలతో పోరాడవచ్చు. మానసిక ఆరోగ్య నిపుణులు సపోర్ట్ ఎంతో ఉపయోగపడుతుంది.

• సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, డాక్టర్ భార్గవ రెడ్డి, ఇన్ఫెక్షన్లను నివారించడానికి బలమైన రోగనిరోధక వ్యవస్థ కోసం క్రమం తప్పకుండా టీకాలు వేయించుకోవడం యొక్క ప్రాముఖ్యతను సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్, డాక్టర్ భార్గవ రెడ్డి గారు నొక్కి చెప్పారు. ముఖ్యంగా ఇమ్యునోసప్రెషన్ కారణంగా వచ్చే అంటువ్యాధుల నుండి తమను తాము రక్షించుకోవడానికి టీకాల విషయంలో ముందువరుసలో ఉండాలని ఆయన సలహా ఇస్తున్నారు.

కిడ్నీ మార్పిడి గ్రహీతలు, దాతలు, వారి స్ఫూర్తిదాయకమైన కథనాలతో ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు జరుపుకున్న స్టార్ హాస్పిటల్స్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వైద్య బృందం.

స్టార్ హాస్పిటల్స్ రాష్ట్రంలో మూత్రపిండాల మార్పిడిలో ముందంజలో ఉంది, గ్రహీతలు మరియు దాతలు ఇద్దరికీ ఎంపికలను విస్తృతం చేయడానికి అధునాతన చికిత్సలకు మార్గదర్శకత్వం వహిస్తుంది. ABO అననుకూల మరియు స్వాప్ కిడ్నీ మార్పిడి వంటి వినూత్న విధానాలను అందించడంలో స్టార్ వైద్య బృందం, దాతలు మరియు గ్రహీతల మధ్య రక్త సమూహాలను సరి పోల్చవలసిన అవసరాన్ని తొలగించడం ద్వారా ఈ కిడ్నీ మార్పిడిలో విప్లవాత్మక మార్పులు చేసింది.

1. **ABO అననుకూల మార్పిడి:** సాంప్రదాయ వైద్య పద్ధతిలో తిరస్కరణను నివారించడానికి దాత మరియు గ్రహీత యొక్క రక్తం గ్రూప్‌ల మధ్య అనుకూలత కీలకమైనది. అయితే, స్టార్ హాస్పిటల్స్‌లో అందుబాటులో ఉన్న ABO అననుకూల మార్పిడి ఈ పరిస్థితిని నివారిస్తుంది. ABO అననుకూల మార్పిడితో, రక్తం గ్రూపులు కలవనప్పటికీ మూత్రపిండాలను విజయవంతంగా మార్పిడి చేయవచ్చు, సంభావ్య దాతల సమూహాన్ని గణనీయంగా విస్తరించడం మరియు అమూల్యమైన ప్రాణాలను కాపాడవచ్చు.

2. **కిడ్నీ మార్పిడిని మార్చుకోండి:** రక్త సమూహం లేదా కణజాల అనుకూలత సమస్యల కారణంగా కుటుంబ సంబంధితదాత వారి ఉద్దేశించిన కుటుంబ గ్రహీతతో అనుకూలంగా లేని సందర్భాల్లో, స్వాప్ కిడ్నీ మార్పిడి ఆచరణీయమైన పరిష్కారాన్ని అందిస్తుంది. స్వాప్ కిడ్నీ మార్పిడి కార్యక్రమం ద్వారా, సరిపోని దాత-గ్రహీతల జంటల మధ్య పరస్పర మార్పిడిని సులభతరం చేయడానికి వీలుంటుంది, ఇది బహుళ మార్పిడిని ఒకేసారి జరిగేలా చేస్తుంది.

ఈ అధునాతన విధానాలు కిడ్నీ మార్పిడి యొక్క సరిహద్దులను దాటి నిలుస్తూ స్టార్ హాస్పిటల్స్ యొక్క నిబద్ధతకు ఉదాహరణగా నిలుస్తాయి, ఎక్కువ మంది రోగులతో సంబంధం లేకుండా ప్రాణాలను రక్షించే చికిత్సలు అందుతాయి.

Scan QR code
For Free Registration on
Star Hospitals Paired (Swap)
Kidney Donation Registry

For more details please contact: 07969250191

Road. No. 10, Banjara Hills, Hyderabad

Nanakramguda Circle, Financial District, Hyderabad